ఉమ్మడి వరంగల్
తరంగాలు
హనుమకొండ - వరంగల్ - జనగామ - మహబూబాబాద్ - భూపాలపల్లి - ములుగు

తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460



### ఫిజియోథెరపీ ఆరోగ్యరంగంలో అత్యంత

# కీలకమైన విభాగం



ఫిజియోథెరపీ వైద్యులు సేవా దృక్పథంతో పనిచేస్తూ సమాజ ఆరోగ్యాన్ని కాపాడుతున్నారు..
మీరు చేస్తున్న సేవలు అమూల్యం.
మీ కృషి వల్ల అనేకమంది తిరిగి సాధారణ జీవితాన్ని గడపగలుగుతున్నారు.
వైద్యరంగంలో మీ పాత్రకు సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుంది
ప్రపంచ ఫిజియోథెరపీ డే సందర్భంగా డాక్టర్లను ఘనంగా సన్మానించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు....

**హన్మకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 08,తరంగాలు:** ఫిజియోథెరపీ అనేది ఆరోగ్యరంగంలో అత్యంత కీలకమైన విభాగం అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు అన్నారు. ప్రపంచ ఫిజియోథెరపీ డే సందర్భంగా హన్మకొండ సుబేదారి లోని ఎస్సార్ కన్వెన్షన్ హాల్ నందు లయన్స్ క్లబ్ హన్మకొండ



2

### నిరుపేద విద్యార్థి చదువుకు అండగా

# వ్యాక్ ఫౌండేషన్

రూ.10వేల చెక్కును అందజేసిన వ్యాక్ ఫౌండేషన్
జనరల్ సెక్రటరీ,బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు
డాక్టర్.వన్నాల వెంకటరమణ



**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 08,తరంగాలు:**నిరుపేద విద్యార్థుల చదువులకు వ్యాక్ ఫౌండేషన్ ద్వారా చేయూతనిచ్చి వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేస్తున్నట్లు వ్యాక్ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ, బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ తెలిపారు.సోమవారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని 35 వ డివిజన్ 2

# 214 కిలోల గంజాయి పట్టివేత

వాహనాల తనిఖీలో 214 కిలోల గంజాయిని పట్టుకున్న,
ఐనవోలు ఎస్సై పస్తం.శ్రీనివాస్, సిబ్బంది.
అభినందించిన ఎసిపి.వెంకటేష్, సీఐ.రాజగోపాల్.



**వర్ధన్నపేట ప్రతినిధి, సెప్టెంబర్ 8, తరంగాలు:**వాహనాలు తనిఖీ చేస్తుండగా 214 కిలోల 370గ్రాముల గంజాయిని పట్టుకున్నట్లు ఐనవోలు మండలం ఎస్సై పస్తం.శ్రీనివాస్ తెలిపారు.సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో 2

### ఈ నెల 10న జెడ్పీటీసీ,ఎంపీటీసీ స్థానాల

# తుది ఓటరు జాబితా

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




2

**వరంగల్ ప్రతినిధి, 08 సెప్టెంబర్, తరంగాలు:**జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల తుది ఓటరు జాబితాను ఈ నెల 10న వెలువరించడం జరుగుతుందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికే ఓటరు జాబితా ప్రదర్శన చేయడం జరిగిందని అన్నారు.

### లోక్ అదాలత్ ను కక్షిదారులు

# సద్వినియోగం చేసుకోవాలి

వరంగల్ పోలీస్ కమిషనర్
సన్ ప్రీత్ సింగ్




**వరంగల్ ప్రతినిధి, 08 సెప్టెంబర్, తరంగాలు:**ఈ నెల 13వ తేదీన జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈ నెల 14న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ 2

# వినతులను సత్వరమే పరిష్కరించాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ప్రతినిధి, 8 సెప్టెంబర్, తరంగాలు:** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో 2

# ఫిజియోథెరపీ ఆరోగ్యరంగంలో అత్యంత కీలకమైన విభాగం

(మొదటి తరువాయి)

ఫిజియోథెరపిస్ట్ తొలి సంస్థాపన వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు ఫిజియోథెరపీ వైద్యులను, విద్యార్థి విద్యార్థినీలను ఘనంగా సన్మానించి మెడల్స్ ప్రధానం చేశారు. అనంతరం ఫిజియోథెరఫీ వైద్యులు బృందం ఎమ్మెల్యే నాగరాజు కు శాలువాతో ఘనంగా సత్కరించి ఫీల్డ్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రోగుల ఆరోగ్య పునరుద్ధరణలో, శరీర నొప్పులు, గాయాలు, స్ట్రోక్‌లు, శస్త్రచికిత్సల అనంతర పునరావాసంలో మీరు చేస్తున్న సేవలు అమూల్యం. మీ కృషి వల్ల అనేకమంది తిరిగి సాధారణ జీవితాన్ని గడపగలుగుతున్నారు.



వైద్యరంగంలో మీ పాత్రకు సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుంది. మీరు సేవా దృక్పథంతో పనిచేస్తూ సమాజ ఆరోగ్యాన్ని కాపాడుతున్నారు. మీలాంటి ఫిజియోథెరపిస్టులు ఎక్కువగా ముందుకు వస్తే రోగులు ఔషధాలపై ఆధారపడకుండా సహజ పద్ధతుల్లోనే ఆరోగ్యాన్ని తిరిగి పొందగలుగుతారు. ప్రభుత్వం తరఫున మీ వృత్తి అభివృద్ధికి అవసరమైన సహకారం అందించడానికి కృషి చేస్తాం. మీ అందరి కృషి వలన ప్రజల్లో ఆరోగ్యజాగృతి పెరుగుతుందని నమ్ముతున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పెరుమండ్ల రామకృష్ణ, ఫిజియోథెరపీ డాక్టర్ల కమిటీ, లయన్స్ క్లబ్ కమిటి వారు, ఫిజియోథెరపీ ట్రైనింగ్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థి చదువుకు అండగా వ్యాక్ ఫౌండేషన్



(మొదటి తరువాయి) మైసయ్య నగర్ పేద కుటుంబానికి చెందిన కొంగ అరుష్, తండ్రి రాజు విద్యార్థికి వ్యాక్ ఫౌండేషన్ ద్వారా రూ. 10వేల చెక్కును వ్యాక్ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ, బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ గత పదిహేడు సంవత్సరాలనుండి మా ఫౌండేషన్ పలు సామజిక సేవ కార్యక్రమాలలో పాల్గొంటు పేదప్రజలకు భరోసా ఇస్తూ అండగా ఉంటున్నామని, భవిష్యత్తులో కూడా సామజిక సేవలో, పేదప్రజలకు అండగా మా ఫౌండేషన్ ఉంటుందని పేర్కొన్నారు. వ్యాక్ ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థుల చదువుకు ముందుకు రావడం గొప్ప విషయమని, విద్యార్థికి ఆర్థిక సహాయం అందించడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో డా. వన్నాలతో పాటు బిజెపి వరంగల్ తూర్పు నియోజకవర్గం ఐటీ అండ్ సోషల్ మీడియా కన్వీనర్ ఇనుముల అరుణ్, శివనగర్, కాశిబుగ్గ మండలం ఎండీ రఫీ, అపురూప రజనీష్, శివనగర్ మండల ప్రధానకార్యదర్శి వైట్ల గణేష్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి తరువాయి)

పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ,విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుందని తెలిపారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను



వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా లోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుంది. కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలియజేశారు.

## ఈ నెల 10న జెడ్పీటీసీ,ఎంపీటీసీ స్థానాల

# తుది ఓటరు జాబితా

(మొదటి తరువాయి) ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులు జరిపిన మీదట సెప్టెంబర్ 10న తుది జాబితా వెలువరిస్తామని సూచించారు. మండల స్థాయిలో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కూడా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరడం జరిగిందన్నారు. తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పరిషత్తు సి ఈ ఓ రామిరెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు. తదితరులు పాల్గొన్నారు.

# వినతులను సత్వరమే పరిష్కరించాలి



(మొదటి తరువాయి)

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులను కలెక్టర్ స్వయంగా స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అందజేశారు. ప్రజావాణి కార్యక్రమానికి 136 ఫిర్యాదులు రాగా, అధికంగా రెవెన్యూ సమస్యలు 60, జిడబ్ల్యూ ఎంసీ 21, విద్యాశాఖ 11, సహకార శాఖ 9, గృహ నిర్మాణ శాఖ 7, వైద్య ఆరోగ్య శాఖ, ఉపాధి కల్పన శాఖలకు 3 చొప్పున, ఇతర శాఖలకు సంబంధించిన 22 ఫిర్యాదులు వచ్చాయి. అర్జీదారుల దరఖాస్తుల లో పేర్కొన్న సమస్యల పై క్షుణ్ణంగా పరిశీలించి, మానవతా దృక్పథంతో పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదుదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్‌లు సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఎఓ అనురాధ, డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, హౌసింగ్ పీడీ గణపతి, డిసిఓ రాజమణి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, ఆర్సివో అపర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు, విభాగాల పర్యవేక్షకులు,తదితరులు పాల్గొన్నారు.

## కామాఖ్య దేవిని దర్శించుకున్న

# చల్లా దంపతులు



**హన్మకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 08,తరంగాలు:** అస్సాంలోని గౌహతిలో నీలాచల్ పర్వతంపై కొలువైన కామాఖ్య దేవి అమ్మవారిని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి వారి పుట్టినరోజు సందర్భంగా కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆ అమ్మవారిని వేడుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..తన పుట్టినరోజు శక్తిపీఠాలలో ఒకటైన, స్త్రీ శక్తి స్వరూపమైన కామాఖ్య వరదాయిని అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు

# 214 కిలోల గంజాయి పట్టివేత



(మొదటి తరువాయి) మామునూరు ఏసిపి ఎన్.వెంకటేష్ వివరాలు వెల్లడించారు. సోమవారం రోజున 12 గంటల ప్రాంతంలో వరంగల్ ఖమ్మం హైవేపై పంతిని గ్రామం చింతకుంట క్రాస్ రోడ్, షేర్ఇ పంజాబీ దాబా వద్ద ఎస్సై పస్తం శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా, ఖమ్మం నుండి వరంగల్ వైపు వస్తున్న ఎమ్ హెచ్19 ఏ ఎక్స్7887, నెంబర్ గల వాహనం నడుపుతున్న వ్యక్తి పోలీసులని చూసి వెనకకి తిప్పుకొని వెళ్లడానికి ప్రయత్నిస్తుండగా, అనుమానం వచ్చిన ఎస్ఐ శ్రీనివాస్ అతని వద్దకు వెళ్లి కారుని ఆపి తనిఖీ చేయగా కారులోని వెనుక డిక్కీలో బ్లూ కలర్ లో ప్యాక్ చేసి, బ్రౌన్ కలర్ టేప్ చుట్టిఉన్న ప్యాకెట్స్ ని చూసి ఏంటని డ్రైవర్ని ప్రశ్నించగా, వెంటనే అతను గంజాయి ప్యాకెట్స్ అని తెలిపాడని,ఇద్దరు పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించారు. మహారాష్ట్ర, బుల్దన జిల్లా, మోతల తాలూకా,కుర్హ గ్రామం 46 సంవత్సరాల వయసు కలిగిన శివ సింగ్ డోంగర్ (రైతు) వద్దనుండి 1,07,18,500రూ"ల విలువ గల 214. 370గ్రా"ల గంజాయి, 3 సెల్ ఫోన్లు, ఎమ్ హెచ్19 ఏఎక్స్7887 హోండా సిటీ కారుని స్వాధీన పరుచుకుని, అతనిపై కేసు నమోదు చేసి, కోర్టులో హాజరు పరుచునున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మామునూరు ఏసిపి ఎన్,వెంకటేష్, పర్వతగిరి సీఐ బి.రాజగోపాల్, అయినవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## లక్ష్మి సాయి ఫర్టిలైజర్ లైసెన్స్

# రద్దు చేయాలి



**తొర్రూర్ సెప్టెంబర్ 8 తరంగాలు** :తొర్రూరు పట్టణ కేంద్రంలోని సీపీఐ మండల కార్యదర్శి బందు మహేందర్ మాట్లాడుతూ....తొర్రూరు నడిబొడ్డున ఉన్నటువంటి లక్ష్మి సాయి ఫెర్టిలైజర్ను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ నిర్మల, మరియు ఆర్డీవో గణేష్ , ఏవో రామ్ నర్సయ్య కలిసి నిన్న ఆదివారం రోజున ఫర్టిలైజర్ షాపులు తనిఖీ చేయగా చిదర మహేష్, లక్ష్మి సాయి ఫెర్టిలైజర్ యాజమాన్యం 54 బస్తాలు దుర్వినియోగానికి పాల్పడి రైతుల పొట్ట కొట్టారు అని సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ అన్నారు ఈనెల 05 న 222 బస్తాలు రాగా అందులో నుండి 54 బస్తాలు అధికారులకు తెలియకుండా అధిక పైసలకు అమ్ముకోవడం జరిగింది అని జిల్లా మరియు మండల అధికారులు తెలిపారు అట్టి యాజమాన్యంపై చట్ట పరమైన చర్యలు తీసుకొని లైసెన్స్ రద్దు చేయాలని వారు కోరారు

## మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ను ఘనంగా సన్మానించిన ఆటో యూనియన్



**కేసముద్రం ప్రతినిధి, సెప్టెంబర్. 08, తరంగాలు** :మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పరిమి నవీన్,జిల్లా ఉత్తమ అవార్డుగా ఎంపికైన సందర్భంగా నేడు పాఠశాలల్లో ఘనంగా సన్మానం చేసిన అటు యూనియన్ సభ్యులు సార్ వచ్చిన అనతి కాలంలోనే అనేక సమస్యలను ఎదుర్కొంటూ, విద్యార్థుల సంఖ్యను పెంచి అందరితో మమేకమై కలిసిపోతూ అందరి సలహా మేరకు పాఠశాలను సన్మార్గంలో నడిపిస్తున్న ప్రిన్సిపాల్ కు జిల్లా,ఉత్తమ ఉపాధ్యాయ, అవార్డు రావడం హర్షించదగిన విషయం,అని కొనియాడారు.కొండబోయినఅశోక్, కల్లెంశ్రీనివాస్, కొడేటి దినేష్, బేతు అశోక్, వీణవంక వెంకటేశ్వర్లు, ఎండి గుంశాలి, తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ అందుబాటులో యూరియా



**మహబూబాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్.08, తరంగాలు**:జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ గారి ఆదేశాల ప్రకారం అందరికి యూరియా అందించే విధం గా రైతు భరోసా డేటా ప్రకారం ముందస్తు సమాచారం ఇచ్చి రైతులకు అందించడం జరుగుతున్నదని మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి, జినుగు మరియన్న అన్నారు.ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం, నెల్లికుదురు పరిధి లోనినెల్లికుదురు,బ్రాహ్మణకొత్తపల్లి, నైనాలా గ్రామాల రైతుల కు రైతు భరోసా డేటా ప్రకారం ముందస్తు సమాచారం ను సొసైటీల ద్వారా, వ్యవసాయ శాఖ,గ్రామ పంచాయతీ కార్యదర్శులు ,స్థానిక సిబ్బంది ద్వారా సమాచారం అందించి, 20 (ఇరవై టన్నుల) యూరియాను సక్రమంగా పంపిణీ చేయడం జరిగిందని ఇదే పద్ధతి ప్రకారం ప్రతి రైతు కు యూరియా అందుబాటులో ఉంటుందని రైతులందరికి తెలిపారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ , సిహెచ్. నరేష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, కుమార్, ఎస్సై రమేష్ , వ్యవసాయ విస్తరణ అధికార్లు ప్రవీణ్, చందన, ప్రతిభ, మణికంఠ, పంచాయతీ కార్యదర్శులు రాజేష్, శరత్, అశోక్,పిఏసిఎస్ అధికార్లు శ్రీను, సుభాష్, పూర్ణ, సురేష్,నగేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# వైన్స్‌లో ఔట్ ఆఫ్ స్టాక్...
# బెల్ట్‌లో ఫుల్ స్టాక్

**బెల్ట్ షాపులకు సరుకు డోర్ డెలివరీ చేస్తున్న వైనం**
**బెల్ట్ షాపులపై నియంత్రణ కరువు**



**కేసముద్రం ప్రతినిధి, సెప్టెంబర్ .08, తరంగాలు:**కేసముద్రం మున్సిపాలిటీ లో గల నాలుగు వైన్ షాపులు తీరు ఒకటే... కేసముద్రంలో ఉన్నటువంటి వైన్ షాపులు అమ్మకాలు ఒక సిండికేట్ గా మారి విచ్చలవిడిగా బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ అధిక ధరలకు విక్రయిస్తూ లక్షల రూపాయలు అధిక ధరలతో సొమ్ము చేసుకుంటున్న తీరు మద్యం ప్రియుల జేబులు గుల్ల చేస్తున్నారని మద్యం ప్రియులు వాపోతున్నారు. ప్రతి గ్రామంలో కిరాణం షాప్ మాటున బెడ్ షాప్ దందాలు నిర్వహిస్తున్న షాప్ లను ఎక్సైజ్ అధికారులు తనిఖీలు మరిచారని చూసి చూడనట్టు అధికారుల తీరు పట్ల మద్యానికి బానిసైన కుటుంబాలు ప్రజలుమండిపడుతున్నారు.సాధారణం గా ప్రభుత్వం మద్యం షాపులకు సెలవు దినాలు అరకొర నామమాత్రంగా వేళ్ళ మీద లెక్కించే రోజులు మాత్రమే ఉంటాయి,కానీ బెల్టు షాపులు మాత్రం 365 రోజులు 24 తలుపులు గంటలు తెరుచుకొని ఉంటున్నాయని దాంతో చిన్నపిల్లలు ,మహిళలు బయటికి రావాలంటే భయాలకు గురై బయటికి రాలేని పరిస్థితి కనపడుతుందని మండిపడుతున్నారు.బెల్టు షాపులకు చేరుకుంటుందని బెల్ట్ షాపుల యజమానులు మాత్రం ప్రభుత్వ నియమ నిబంధనలు వైన్ షాపులకి మాత్రమే మాకు కాదన్నట్టు విచ్చలవిడిగా పగలు రాత్రి తేడా లేకుండా బెల్ట్ షాపులలో మద్యం విక్రయాలు జరుగుతుంటే సంబంధిత అధికారులు ఎక్సైజ్ అధికారులు బెల్ట్ షాపులను కట్టడి చేయకుండా వదిలేస్తున్నారని ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారు.ఇవేమీ పట్టనట్టు వైన్ షాప్ యజమానులు మాత్రం అధిక లాభాలు గడించేందుకు బెల్ట్ షాపులకు ఒక క్వార్టర్ సీసా మీద 20 నుంచి 30 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారనివిమర్శలువినిపిస్తున్నాయి.బెల్ట్ షాపు యజమానులు ఒక క్వార్టర్ సీసా మీద 50 రూపాయలు అదనంగా వసూలు చేస్తూ వీళ్లు కూడా చాలా లాభాలు గడిస్తున్నారని మద్యం ప్రియులే అంటున్నారని తెలుస్తోంది. వైన్ షాపులలో మాత్రం అడిగిన మందు లేదని సరుకు అయిపోయిందని కల్లబొల్లి కబుర్లు చెప్పి ఏదో ఒకటి మందు అంటగడుతున్నారని నచ్చని వాళ్ళు బెల్ట్ షాపులలో గత్యంతరం లేక అధిక ధరలలో కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి కల్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బెల్ట్ షాపులపై నియంత్రణ ఉంచి, వైన్ షాప్ లోనే మద్యం అందుబాటులో ఉండేలా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు. సంబంధిత ఎక్సైజ్ అధికారులు ఏ మేరకు చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి మరి.

## ఔషధ రహిత ఆరోగ్య చికిత్స విధానమే ఫిజియోథెరపి



**మహబూబాబాద్,ప్రతినిధి, సెప్టెంబర్. 08,తరంగాలు** :సెప్టెంబర్ 8, ప్రపంచ ఫిజియోథెరపి దినోత్సవం సందర్భంగా మానుకోట పట్టణంలోని శ్రీ రామకృష్ణ హాస్పిటల్‌లో ఫిజియోథెరపి డే వేడుకలు మానుకోట ఫిజియోథెరపిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మానుకోట ప్రభుత్వ వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్ నాయక్ కేక్ కట్ చేసి ఫిజియోథెరపిస్టులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ ఎలాంటి మందులు లేకుండా అన్ని రకాల ఫిజియోథెరపి విధానాలను ఉపయోగించి రోగి యొక్క ఆరోగ్య పరిస్థితిని ఫిజియోథెరపి మెరుగుపరుస్తుంది.ప్రాథమిక చికిత్స నుండి అతి క్లిష్టమైన వ్యాధుల వరకు కూడా ఫిజియోథెరపి ద్వారా రోగులు ఆరోగ్యాన్ని తిరిగి పొందుతున్నారు. శస్త్రచికిత్సల తర్వాత, క్రీడల్లో గాయాల తర్వాత, వృద్ధాప్యంలో రోగుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఫిజియోథెరపి అపూర్వమైన సేవఅందిస్తుంది. ఇవి శరీరానికి సహజమైన కదలికల ఆధారంగా జరుగుతాయి కాబట్టి, ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా సురక్షితమైన, శాశ్వత ఫలితాలను ఇస్తాయి. ఫిజియోథెరపి కేవలం రోగాన్ని నయం చేయడమే కాకుండా జీవన నాణ్యతను పెంచే వైద్య విధానం” అని పేర్కొన్నారు.తెలంగాణ ఫిజియోథెరపిస్టు యూనియన్ అధ్యక్షుడు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ, “ఫిజియోథెరపి అనేది రోగిని అంగవైకల్యం కాకుండా కాపాడే ఒక గొప్ప వైద్య విధానం. రోగులు తిరిగి సాధారణ జీవనానికి చేరుకోవడంలో ఫిజియోథెరపిస్టుల పాత్ర అపారమైంది. ఫిజియోథెరపి చేయించడం వల్ల ఎటువంటి నెగటివ్ రిజల్ట్స్ ఉండవు, అందువల్ల ప్రతి ఒక్కరికి ఇది అవసరం” అని స్పష్టం చేశారు.అలాగే ఆయన ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ %-% “ఫిజియోథెరపిస్టులకు తగిన న్యాయం జరగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో ప్రత్యేక ఫిజియోథెరపి విభాగం ఏర్పాటు చేస్తే, కార్పొరేట్ స్థాయి చికిత్స ప్రజలకు అందుబాటులోకి వస్తుంది. తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంత్ చారి కూడా ఒక ఫిజియోథెరపిస్టే. కాబట్టి ఆయన పేరు మీద రాష్ట్రంలో ఫిజియోథెరపీ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఏర్పాటు చేస్తే అది ఉద్యమ త్యాగానికి గౌరవం కలిగించడమే కాకుండా, భవిష్యత్ తరాల ఫిజియోథెరపి విద్యార్థులకు స్ఫూర్తినిస్తుంది. ఆ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ద్వారా అనేకమందిఫిజియోథెరపిస్టులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. అదే సమయంలో పేద మరియు మధ్యతరగతి రోగులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన చికిత్స అందుబాటులోకి వస్తుంది. ఒకవైపు ఉపాధి, మరోవైపు ప్రజారోగ్యం అనే రెండు లాభాలు కలిసేలా ఆ ఇన్స్టిట్యూట్ పనిచేస్తుంది” అని వివరించారు. కార్యక్రమంలో ఫిజియోథెరపిస్టులు డాక్టర్ విజయ్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ రమేష్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ గణేష్, డాక్టర్ రాజా, డాక్టర్ సౌమిత్, డాక్టర్ వెంకన్న, డాక్టర్ శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

### లక్ష రూపాయలతో రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించిన

# చింతపల్లి వెంకటయ్యగౌడ్



**మాడుగుల,సెప్టెంబర్ 8 తరంగాలు ప్రతినిధి:** మాడుగుల మండలం కలకొండ గ్రామంలో విద్యార్థులకు గ్రామస్తులకు బస్సు సౌకర్యం లేక నానా ఇబ్బందులు పడుతున్నారు ఇట్టి విషయం కలకొండ గ్రామ ఆపద్బాంధవుడు చింతపల్లి వెంకటయ్య గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా డి.ఎం. దగ్గరికి వెళ్లి వినతి పత్రం ఇవ్వడమే కాక బస్సుకు అసౌకర్యంగా ఉన్న మాడుగుల నుండి కలకొండ గ్రామం వరకు చెట్లను తన సొంత డబ్బులు సుమారు లక్ష రూపాయల ఖర్చులతో జెసిబి పెట్టి తొలగించడం జరుగుతుంది. ఈ విషయంపై మీడియా మిత్రులు చింతపల్లి వెంకటయ్య గౌడ్ ను సంప్రదించగా ఆయన మాట్లాడుతూ కలకొండ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించడానికి తమ వంతు సహాయంగా రోడ్డుకు ఇరువైపులా ప్రమాదకరంగా ఉన్న చెట్లను తన సొంత నిధులతో సుమారు లక్ష కు పైగా ఖర్చు చేసి పనికిరాని చెట్లను తొలగించడం జరిగిందని త్వరలోనే కలకొండ గ్రామానికి బస్సు సౌకర్యం వస్తుందని విద్యార్థులకు. గ్రామస్తులకు. ఇబ్బంది కలగకుండా రోడ్డుకు అడ్డంగా ఉన్న పిచ్చి చెట్లను జెసిబి మాట్లాడి తొలగించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కలకొండ గ్రామ ప్రజలు మాట్లాడుతూ అధికారంలో ఉండి కూడా చేయలేని పనులను కలకొండ గ్రామ రైతుబిడ్డ చింతపల్లి వెంకటయ్య గౌడ్ తమ సొంత నిధులతో చేయడం జరుగుతుందని బస్సు సౌకర్యం లేక నానా ఇబ్బందులు పడుతుంటే ఆయన దృష్టికి ఈ విషయం తీసుకెళ్లగా వెంటనే స్పందించడమే కాక రోడ్డుకు అడ్డంగా ఉన్న పిచ్చి చెట్లను తొలగించాడని అలాగే బస్ డిపో డి.ఎం. తో మాట్లాడి కలకొండ గ్రామానికి బస్సు సౌకర్యం



ఏర్పాటు చేస్తున్నాడని అతనికి అన్నివేళలా కలకొండ గ్రామ ప్రజల నుండి సహాయ సహకారాలు ఉంటాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సుమన్ గౌడ్. సాయిలు. యాదయ్య. సి.హెచ్. మల్లేష్. రాంజీ నాయక్. లక్ష్మణ్ నాయక్. బిక్షమయ్య. మల్లేష్ కలకొండ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

### పెట్టుబడిదారీ సమాజానికి

# ప్రత్యామ్నయం సోషలిజమే

**జఫర్గడ్ ప్రతినిధి, సెప్టెంబర్ 9,(తరంగాలు):** పెట్టుబడి దారీ సమాజానికి ప్రత్యామ్నయం సోషలిజమే నని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు పేర్కొన్నారు. మండలంలోని తమడపల్లి (జి) గ్రామంలో సిపిఎం పార్టీ మండల రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభం అయ్యాయి ప్రారంభ సూచికగా సిపిఎం పార్టీ జెండాను పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య ఆవిష్కరించారు. ఈ క్లాసులకు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండెబోయిన రాజు ప్రిన్సిపాల్ గా వ్యవహరించగా జాతీయ అంతర్జాతీయ రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు క్లాస్ బోధించారు ఈ సందర్భంగా రాపర్తి రాజు మాట్లాడుతూ ప్రపంచంలో పెట్టుబడిదారి సామ్రాజ్యవాద దేశాలకు దీటుగా కమ్యూనిస్టులు అధికారంలో ఉన్న దేశాలలోనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగ్గా ఉన్నాయని అన్ని రంగాలలో ప్రజలు అభివృద్ధి చెందుతున్నారని అన్నారు పెట్టుబడిదారీ సమాజానికే కాలం చెల్లిందని భవిష్యత్తు సోషలిజం ఎర్రజెండాదేనని ధీమా వ్యక్తం చేశారు 11 ఏళ్ల దేశ బిజెపి పాలనలో 125 లక్షల కోట్ల రూపాయలు దేశం అప్పుల పాలయింది అన్నారు 400 రూపాయల గ్యాస్ 950 రూపాయలకు పెరిగిందన్నారు 70 రూపాయలకు లీటరు పెట్రోల్ డీజిల్ 110 రూపాయలకు పెరిగింది అన్నారు దేశంలో నిరుద్యోగం పేదరికం ఆకలి




చావులు రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు దేశంలో కలిసున్నా ప్రజల మధ్య మతం పేరుతో మారణ హోమం సృష్టిస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు ప్రజలలో ఉన్న తీవ్ర అసంతృప్తిని బిహార్ రాష్ట్రంలో జరిగే శాసనసభ ఎన్నికల్లో ఓడిపోతామని భయంతో బిజెపికి ఓట్లు వేయరని భావించిన 65 లక్షల మంది ఓట్లను అకారణంగా తొలగించి దేశ ప్రజాస్వామ్యాన్ని ఎన్నికల కమిషన్ అభాసుపాలు చేసిందని విమర్శించారు ఓట్ల చోరీకి పాల్పడుతున్న బిజెపికి బుద్ధి చెప్పాలన్నారు దేశంలో రైతులకు సరిపడా ఎరువులను అందించడంలో తెలంగాణలో రైతులకు సకాలంలో యూరియా అందించడంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు రైతు వ్యతిరేక కార్మిక వ్యతిరేక ప్రజాక వ్యతిరేక విధానాలను బిజెపి అనుసరిస్తుందన్నారు రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను సకాలంలో నిర్వహించకపోవడంతో గ్రామాలలో సమస్యలు పేర్కొన్నాయని గ్రామాల అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల ముందు ఇచ్చిన ప్రజా వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారుసాయంత్రం పూట క్లాస్ భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర అంశంపై పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్య చందు నాయక బోధించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు ఎండి షబానా పార్టీ మండల కమిటీ సభ్యులు కాట సుధాకర్ వడ్లకొండసుధాకర్ ముక్కెర గంగరాజు నక్క యాకయ్య రాపర్తి రజిత నర్సింగోజు రాజు రాయపురం బిక్షపతి సాగ యాదగిరి ముడికే కొమురయ్య సకినాల కొమరయ్య వేల్పుల రవి పెద్ద రాములు వీ రాజు వివిధ గ్రామాలకు చెందిన పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇనగాల కనకాచారిని పరామర్శించిన

### ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**పాలేరు ఆర్సీ,08 సెప్టెంబర్ (తరంగాలు)** ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ కి చెందిన ఇనగాల.కనకాచారి ఇటీవల అనారోగ్యం తో హైదరాబాద్ లోని కేర్ ఆస్పత్రి నందు చికిత్స చేయించుకొని వారి నివాసం నందు విశ్రాంతి తీసుకుంటున్న విషయం స్థానిక నాయకులు .ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే వారి ఇంటికి వెళ్లి వారినీ పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి.మీకు ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జున, ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి, బద్రాచారి , తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం కార్యదర్శి సాదుల శ్రీనివాస్ కుటుంబానికి జేఏసీ చైర్మన్ డోలి,చిలువేరు సమ్మి గౌడ్ పరామర్శ



**మహబూబాబాద్, ప్రతినిధి, సెప్టెంబర్. 08,తరంగాలు**

:మహబూబాబాద్ పట్టణానికి చెందిన సిపిఎం జిల్లా కార్యదర్శి, మహబూబాబాద్ మాజీ సర్పంచ్ సాదుల శ్రీనివాస్ మాతృమూర్తి సాదుల రామ నర్సమ్మ ఇటీవల అకాల మరణం చెందగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి రామ నర్సమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రగాఢ సానుభూతిని తెలిపి శ్రీనివాస్ కి మనోధైర్యాన్నికల్పించారు.మహబూబాబాద్ జేఏసీ చైర్మన్ డోలి సత్యనారాయణ మరియు కేసముద్రం కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్.ఈ కార్యక్రమంలో ఏబీఎన్ నవాబ్,అశోక్, గుణగంటి మోహన్, చాగంటి శ్రీనివాస్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు



**జఫర్గడ్ ప్రతినిధి, సెప్టెంబర్ 9,(తరంగాలు)**

: తెలంగాణ రాష్ట్ర మాజీ డిప్యూటీ సీఎం,స్టేషన్ ఘనపూర్ స్థానిక శాసన సభ్యులు కడియం శ్రీహరి ఆదేశానుసారం స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ అన్నం బ్రహ్మారెడ్డీ సూచనలతో ఇందిరమ్మ కమిటీ సమక్షంలో ఇటీవలి కాలంలో మన గ్రామానికి మంజూరైనా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వాటి బిల్లులు మరియు తదితర విషయాలను లబ్ది దారుల ఇండ్ల వద్దకు నేరుగా వెళ్లి పరిశీలించడం జరిగింది. వాటిలో మంజూరిన 26ఇండ్లకు గాను 2 రద్దు కాగా 16ఇండ్లకు బెస్మెంట్ బిల్లు రావడం జరిగిందీ 2ఇండ్లు ఈ కే వై ఈ యస్ వల్ల బిల్లు ఆగగా 2ఇండ్లకు బిల్లు రావాల్సి ఉంది 4ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పందిబోయిన యాకయ్య, గాదే బిక్షపతి, వడ్లకొండ హైమావతి, మాజీ వార్డు సభ్యులు, సతీష్, అజయ్,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మాచెర్ల మహేందర్, సీనియర్ నాయకులు ఆకోజు యాదగిరి, కొంతం సోమయ్య, కొత్త వెంకన్న, దాసరి ఎల్లయ్య, రంగు సంపత్, బెజ్జం శ్రీనివాస్, ఎండీ బాషా పాక రాములు, అనిల్, యూత్ సభ్యులు కూరపాటి రాజు, గాదే లక్ష్మణ్, కశిరబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కడియం శ్రీహరి కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు.

## బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం

# మానుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ నుండీ బిఆర్ఎస్ పార్టీలో ఎవ్వరు చేరలేదు.**
**బిఆర్ఎస్ లో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదు.**
**వారి మానుగడ కోసం వారి కార్యకర్తలకు వాళ్లే కండువా కప్పుకొని**
**కాంగ్రెస్ పార్టీ నుండీ చేరికలు అని దుష్ప్రచారం చెస్తున్నా బిఆర్ఎస్ నాయకులు.**
**మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్.**

**పర్వతగిరి, సెప్టెంబర్ 08, తరంగాలు**: కాంగ్రెస్ పార్టీ నుండీ బి ఆర్ ఎస్ పార్టీలో ఎవ్వరు చేరలేదని,బిఆర్ఎస్ నాయకులు వారి మానుగడ కోసం వారి కార్యకర్తలకు వాళ్లే కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీ నుండీ చేరికలు అని దుష్ప్రచారం చెస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేసారు.సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ లో చేరుతున్నట్లు వచ్చిన ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. బిఆర్ఎస్ లో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని వారికి కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం గానీ, గ్రామ, మండల, నియోజవర్గం ,మరియు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి



ఎటువంటి సంబంధం లేని వ్యక్తులు అని, వారు కాంగ్రెస్ పార్టీ అని చెప్పటం సిగ్గుచేటని శ్రీనివాస్ నాయక్ తెలిపారు.మేము మా కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు గ్రామాల్లో, బూత్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ చాలా బలంగా ఉందని కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని తెలిపారు.బి ఆర్ ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం మానుకోవాలని, మి పార్టీలో చేరిన వారు ఏ పార్టీకి సంబంధించిన వారో మీరు తెలుసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చింత నెక్కొండ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఓరిగంటి శ్రీనివాస్, చౌటపల్లి గ్రామపతి అధ్యక్షుడు గడ్డం జనార్ధన్, బూత్ కన్వీనర్ గడుధుల రవి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రం,ఇనుగుర్తి మండలాలలో

# కలెక్టర్ సుడిగాలి పర్యటన

**మహబూబాబాద్ ప్రతినిధి ,సెప్టెంబర్.08తరంగాలు:**సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కేసముద్రం, ఇనుగుర్తి మండలాలలో సుడిగాలి పర్యటనచేశారు.మండలాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ ద్వారా యూరియా పంపిణీని స్వయంగా పరిస్థితిని పరిశీలిస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు. స్టాక్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా యూరియా పంపిణీ జరగాలని అన్నారు. క్యూ లైన్ లలో తోపులాట జరగకుండా పోలీసు సిబ్బంది గట్టి బందోబస్త్ ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం కె.జి.బి.విని తనిఖీ చేసి స్టోర్ గదిని పరిశీలించి నాణ్యమైన వంట



పదార్థాలతో విద్యార్థులకు వంట వండి పెట్టాలని అన్నారు. అక్కడి విద్యార్థులతో మాట్లాడి వారి యొక్క అభ్యసన ని ా వ ు ం ా ్ధ ్య ల న ు పరిశీలించారు.కేసముద్రం, ఇనుగుర్తి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలించి ఇన్ పేషెంట్, అవుట్ పేషెంట్ రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్ పరిశీలించి సీజనల్ వ్యాదులపై అప్రమత్తంగా ఉంటూ ఏ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సరైన వైద్యం అందించాలన్నారు. సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆసుపత్రులోని పరిసరాలను పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. కేసముద్రం అంగన్ వాడీ కేంద్రాన్ని పరిశీలించి అంగన్ వాడీ కేంద్రంలోని పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని అన్నారు. పిల్లల ఆరోగ్యంపై టీచర్లు ఎప్పటికప్పుడు ప్రత్యేకమైన శ్రద్ధ వహించలన్నారు.ఇట్టి తనిఖీ లో మండలాల ప్రత్యేక అధికారులు, వైద్యాదికారులు, తదితరులు ఉన్నారు.



## ఉపయోగం లేని స్కూల్ కాంప్లెక్స్

# సమావేశాలను రద్దు చేయాలి

**ప్రైవేటు పాఠశాలల్లో మాదిరిగా ఉపాధ్యాయులను బోధన అభ్యసన ప్రక్రియకు మాత్రమే పరిమితం చేయాలి .**
**విద్యార్థుల నమోదు విషయంలో ప్రైవేటు పాఠశాలలతో పోల్చిచూస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిని పరిశీలించాలి.**
**ప్రతి పాఠశాలలో మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పించాలి**
**ప్రతి పాఠశాలలో ఆన్లైన్ సేవల కోసం ప్రత్యేక ఉద్యోగిని నియమించాలి.**
**తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ డిమాండ్**



**కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,సెప్టెంబర్. 0 8, తరంగాలు:**ఉపాధ్యాయులను బోధనాభ్యసన ప్రక్రియకు మాత్రమే పరిమితం చేయాలని, బోధనాభ్యసన ప్రక్రియకు విఘాతం కలిగించే స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు, ఏ ఇతర శిక్షణ కార్యక్రమాలు ఏవీ నిర్వహించరాదని వాటిని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పాఠశాలల పని దినాల్లో ఎలాంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించవద్దని కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ నేతృత్వంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు సురేందర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్వహించే స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు మొదటిరోజు స్కూల్లో ఉండే సగం మంది ,రెండో రోజు మిగతా సగం మందిఉపాధ్యాయులు హాజరు కావాల్సి ఉంటుందని, ఇలా సగం మంది ఉపాధ్యాయులు సమావేశాలకు హాజరైతే పాఠశాలల్లో విద్యాబోధన సవ్యంగా ఎలా సాగుతుందని ఈ రెండు రోజులు వృధా అయినట్లేనని, అంటే సంవత్సరానికి ఇరవై రోజులు వృధా అయినట్లేనని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాదు ఇద్దరు ఉపాధ్యాయులు ఉండే పాఠశాలల్లో, ఏకోపాధ్యాయ పాఠశాలల్లో విద్యా బోధన పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు. పోనీ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల వల్ల ఏమైనా ఉపయోగం ఉందా అంటే అది కూడా లేదని ఆయన అన్నారు.ఇవే కాదు పాఠశాలల్లో విద్యార్థుల ప్రగతి వివరాలను ఆన్లైన్ చేసే బాధ్యత కూడా ఉపాధ్యాయులకే అప్పగించడం వలన దీని ప్రభావం విద్యార్థుల చదువుపై ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు కేవలం బోధనాభ్యసన ప్రక్రియకు మాత్రమే పరిమితం అయితే విద్యార్థులలో ఆశించిన సామర్థ్యాలు సాధించడం పెద్ద కష్టమేమీ కాదని ఈ విషయమై ప్రభుత్వం ఆలోచించాలని సూచించారు. విద్యార్థుల నమోదు ప్రైవేటు పాఠశాలలో అధికంగా ఉందని, ప్రభుత్వ పాఠశాలలో తక్కువగా ఉందని పోల్చి చూస్తున్న ముఖ్యమంత్రి ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులకు విద్యాబోధన తప్ప వేరే బోధేనేతర పనులు ఏమి ఉండవనే విషయాన్ని కూడా గమనించాలని కోరారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల విషయానికొస్తే బోధనేతర కార్యక్రమాలు అధికంగా ఉంటాయనే విషయం ముఖ్యమంత్రికి తెలియదా. అని విస్మయం వ్యక్తం చేశారు.పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించలేని ఆర్థిక దుస్థితిలో ప్రభుత్వం లేదని కానీ చిత్తశుద్ధి మాత్రమే లోపించిందని అన్నారు.కావున ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించిఉపాధ్యాయులను తరగతి గదిలో బోధనకు మాత్రమే అంకితం అయ్యేలాగా తగిన కార్యాచరణరూపొందించాలని, బోధనేతర కార్యక్రమాల కోసం మరో ఉద్యోగిని ప్రతి పాఠశాలలో నియమించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శులు అప్పాల నాగరాజు, వెల్దండి సతీష్, ఉపాధ్యాయులు వెలమాల భాస్కర్ లు పాల్గొన్నారు.